


## విపిఆర్‌ను సత్కరించిన చంద్రశేఖర్‌రెడ్డి



**నెల్లూరు,జనవరి4 ప్రభాతవార్త-విద్య** కృష్ణచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్,వైకాపా తూర్పురాయలసీయ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర వ్రతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి బుధవారం వైకాపా జిల్లా అధ్యక్షులు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని మర్యాధపూర్వకంగా కలుసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు.శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతు ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఇప్పటివరకు తమకు మద్దతు తెలిపిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. అధ్యాపకుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా పనిచేస్తామన్నారు. ప్రయివేట్ పాఠశాలల నిర్వాహకుల సమస్యలను సైతం ఉన్నతాధికారులతో, మంత్రులతో చర్చింది పరిష్కరించేందుకు తనవంతు కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

## దాడి కేసులో వైసిపి నేత అరెస్టు



**దగదర్తి జనవరి 4 ప్రభాతవార్త** దగదర్తి మండలం ఉలవపాళ్ళ పెట్రోల్ బంకు వద్ద గోచిపాతల తేజా అనే దళిత యువకుడిపై దాడిచేసిన కేసులో వైసిపి ఎంపిటిసి వెలినేని మహేష్‌నాయుడు ,అతని డ్రైవర్ మస్తాన్‌లను అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు కావలి డిఎస్‌పి వెంకటరమణా బుధవారం తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి పదిగంటల సమయంలో తన ప్రోక్లేన్‌కు డిజిల్ పట్టాలని,ఫోన్‌పే పనిచేయడం లేదని ,నేను వచ్చి డబ్బులు ఇస్తానని మహేష్‌నాయుడు తెలపగా అందుకు బంకు యజమాని ఒప్పుకోడని బాధితుడైన గోచిపాతల తేజా చెప్పడంతో అగ్రహించి దాడి చేసినట్లు డిఎస్‌పి తెలిపారు.ఈకేసులో కొంతమంది రాజకీయ నాయకులు తమ స్వార్ధం కోసం సెక్షన్లు మార్చి కట్టాలని ఒత్తిడి చేయడం సమంజిసం కాదని,చట్టం తనపని తాను చేసుకొని పోతుందని కావలి డిఎస్‌పి తెలిపారు.చట్టానికి ఎవ్వరు అతీతులు కారని ఫిర్యాదులో ఉన్న సమాచారం మేరకు వర్తించే సెక్షన్లను తాము నమోదు చేస్తామని తెలిపారు.

## కావలి ఎమ్మెల్యే, పోలీస్ అధికారులపై స్టేషన్‌లో ఫిర్యాదు



**కావలి, జనవరి 4 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ నెల్లూరు జిల్లా పార్లమెంటు యువత ఉపాధ్యక్షుడు, దళిత యువకుడు పైడి హర్ష ఆత్మహత్యాయత్నానికి కారకులైన కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎయంసి చైర్మన్ మన్నెమాల సుకుమార్‌రెడ్డి, రూరల్ సిఐ రాజేష్, బిట్రగుంట ఎస్‌ఐ చినబలరామయ్య, కానిస్టేబుల్ అయోధ్యలపై కేసులు నమోదు చేయాలని టు టౌన్ పోలీస్ స్టేషన్‌లో బాధితుడు తల్లి, భార్య ఫిర్యాదు చేశారు. టిడిపి కొండెపి ఎమ్మెల్యే బాలవీరాంజనేయస్వామి, టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, టిడిపి నేతలతో బాధితుడు పైడి హర్ష తల్లి అంకమ్మ, భార్య ప్రియాంకలు కావలి డిఎస్పీ, టు టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పైడి హర్ష చెన్నై అపోలో వైద్యశాలలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతుండటం తెలిసిందే. పైడి హర్ష ఆత్మహత్య చేసుకునేందుకు కారకులైన ఎమ్మెల్యేతో పాటు తాము ఫిర్యాదు చేసిన వారందరిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఫిర్యాదు తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ సందర్భంగా హర్ష తల్లి మీడియాతో మాట్లాడారు. తన కుమారుడు హర్ష కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఆయన అనుయాయులు, పోలీసుల వేధింపులు తాళలేక ఎమ్మెల్యే నివాసం వద్ద పురుగు మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడన్నారు. ఈ సంఘటనకు ముందు తన దగ్గరకు వచ్చి అమ్మా ఇదే నా చివరి చూపు అని చెప్పాడన్నారు. ఇదేమిటి నాయనా అలా అనవద్దని ఏడ్చానన్నారు. ఎమెమ్మెల్యే, పోలీస్ వేధింపులు తట్టుకోలేకపోతున్నానని, ఇక ఈ భూమి మీద నేను వుండనని కన్నీరు పెట్టుకున్నాడన్నారు. తీరా చూస్తే నా కుమారుడు చెప్పిందే చేశాడన్నారు. ప్రస్తుతం చెన్నై వైద్యశాలలో ప్రాణాపాయ పరిస్థితిలో వున్నాడన్నారు. నా కుమారుడు ఆత్మహత్యాయత్నానికి కారకులైన వారిపై కేసులు నమోదు చేయకుండా తన కుమారుడిపై కేసు నమోదు చేయడం ఎంతవరకు న్యాయమని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. నా బిడ్డను రక్షించి న్యాయం చేయాలని వేడుకున్నారు.

## నియంతృత్వ పాలనను కొనసాగిస్తున్న జగన్



**నెల్లూరు జనవరి 4, ప్రభాతవార్త-వైద్యం** నూతన సంవత్సరంలో జీవో నంబర్ ఒకటిని ప్రవేశపెట్టి దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రజల వాక్ స్వాతంత్ర్యాన్ని హరించడమే కాకుండా జగన్ నియంతృత్వ పాలనకు, ఆయన ఆలోచిస్తున్న తీరు పరాకాష్టకు చేరాయని అందుకు నిదర్శనం ఈ జీవో అని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్ అజీజ్ ధ్వజమెత్తారు. బుధవారం నగరంలోని జిల్లా కేంద్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అబ్దుల్ మాట్లాడుతూ చంద్రబాబు ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి రోడ్‌షోలకు ప్రజల నుంచి వస్తున్న స్పందనను చూసి తట్టుకోలేకే ఈ జీవోని తీసుకొచ్చారని, కందుకూరులో పోలీసుల లేని కారణంగానే ఈ దురదృష్టకర సంఘటన చోటు చేసుకుందని ఆరోపించారు. జీవో విడుదల అయిన మరుసటిరోజే రాజమండ్రిలో సీఎం కార్యక్రమం ఎలా నిర్వహించారని ఆయన ప్రశ్నించారు. ఈ జీవో కేవలం ప్రతిపక్ష పార్టీలకు మాత్రమే వర్తిస్తుందాని ప్రశ్నించారు. రాజమండ్రిలో సీఎం పర్యటనను 1700 మంది పోలీసులతో ఎలా చేశారన్నారు. ఆఫ్రికా మూడు రాజధానులు, 160 ఏళ్ళ ముందు బ్రిటీష్ ప్రభుత్వ జీవోను జగన్ అమలు చేస్తున్నాడన్నారు. రాజ్యాంగ నిర్మాత జగన్ కాదని, కోర్టు ఇలాంటి జోవోలను పరిశీలించి కొట్టి పారేస్తుందనే నమ్మకం మాకుందన్నారు. కుప్పంలో పోలీసుల తీరు చూస్తూంటే అసలు ప్రజాస్వామ్య దేశంలోనే మనం ఉన్నామా అనే అనుమానం వస్తోందని అబ్దుల్ అన్నారు. జగన్ పాలన నచ్చకే ఆ పార్టీ నుండి నేతలు బయటకి వచ్చేస్తున్నారని ఆయన విమర్శించారు. కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి పాపపు చిట్టాను జగన్ బయటపెట్టారని 175 నియోజకవర్గాల్లో అవినీతి, అక్రమాలు, కబ్జాల్లో నంబర్‌వన్‌గా శ్రీధర్‌రెడ్డికి పేరుందన్నారు. 2018లోనే టీడీపీ ప్రభుత్వంలో బారాషహీద్ దర్గా కోసం రూ.20కోట్లు విడుదల చేశామని, శ్రీధర్‌రెడ్డి దాన్ని అమలు పరిస్తేచాలని, దర్గా విషయంలో కపటప్రేమ చూపిస్తున్నాడని ఆయన ఆరోపించారు. ఒక ప్రైవేటు కళాశాల ఫీజు రీఎంబర్స్‌మెంటురూ.15కోట్లు రావాల్సి ఉంటే రెండుకోట్లు ముందుగానే తినేసి మిగిలిన డబ్బులని శ్రీధర్‌రెడ్డి అడిగారన్నారు. శ్రీధర్‌రెడ్డి వస్తే ఈ పని కూడా చెయ్యవద్దని ముందుగానే జగన్ రావత్‌కి చెప్పాడన్నారు. శ్రీధర్‌రెడ్డి బ్లాక్‌మెయిల్ చేస్తే, ఆ శ్రీధర్‌రెడ్డినే జగన్ బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడన్నారు. ప్రజాసేవ చేసేవారు ఎవరు తెలుగుదేశం పార్టీలోకి వచ్చినా స్వాగతిస్తామని, స్వాతిముత్యాలను, అవినీతి, అక్రమాలకు పాల్పడే రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి లాంటి వాళ్ళను పార్టీలోకి రావాలని చూస్తే అడ్డుకుంటామని అజీజ్ అన్నారు. దళితులపై దాడులు నిరసిస్తూ అన్ని పార్టీలను సమన్వయం చేసుకుని జనవరి 9న చలో కావలి కార్యక్రమం నిర్వహిస్తామని, దళితులపై దాడులు చేస్తున్న ఏ ఒక్కరినీ వదిలే ప్రసక్తే లేదని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి జన్ని.రమణయ్య, ఊరందూరు.సురేంద్రబాబు, కప్పిర.శ్రీనివాసులు, దొడ్డపనేని.రాజానాయుడు, జలదంకి.సుధాకర్, సాభిర్‌ఖాన్, కనపర్తి.గంగాధర్, శ్రీనివాస్‌యాదవ్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కూలీల సంఖ్యను పెంచాలి



**వింజమూరు,జనవరి4ప్రభాతవార్త:** వింజమూరు మండల పరిధిలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాదిహామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని పిడి వెంకట్రావ్ పేర్కొన్నారు. బుధవారం ఎంపిడిఒ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అన్ని పంచాయతీల్లో కూలీల సంఖ్యను పెంచాలని , జాబ్‌కార్డ్‌ను ఆధార్‌తో అథెంటికేషన్ చేయాలన్నారు . లింక్‌కాని కూలీలు నిలిచిపోయే ప్రమాదం ఉందన్నారు. పనిదినాలను పెంచి ప్రతి ఒక్కరికి పని కల్పించాలన్నారు. పనుల వద్ద ఫీల్డ్ అసిస్టెంట్లు, సీనియర్‌మేట్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. సమానపనికి సమానవేతనం లభించేలా కూలీలకు అవగాహన కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ ప్రసన్నకుమారి, ఉపాదిహామీ సిబ్బందిపాల్గొన్నారు.

## పొగాకు బోర్డు ద్వారా వడ్డీ లేని రుణం

**మర్రిపాడు,జనవరి4ప్రభాతవార్త:** ఇటీవల సంభవించిన మాండూస్ తుఫాన్ వలన వివిధ పంటలతోపాటు పొగాకు పంట కూడా దక్షిణప్రాంతనేలలో నష్టపోయింది. నష్టపోయిన రైతులకు పొగాకు బోర్డు ప్రత్యేకంగా వడ్డీలేని రుణం 10వేల రూపాయలను అవసరమైన ప్రతి రైతుకు పొగాకుబోర్డు సంక్షేమ నిధి పథకం నుండి అందిస్తుఆన్నమని బోర్డు వేలం నిర్వహణాధికారి జి.రాజశేఖర్ తెలిపారు.

ఈ రుణం కావాల్సిన రైతులు పలొగాకు బోర్డు క్షేత్ర సహాయకులను సంప్రదపించాలన్నారు.

రైతులు తీసుకున్న వడ్డీలేని పంట రుణాలను 2023 పొగాకు అమ్మకాల్లో తిరిగి మినహాయించబడుతుందని వేలం నిర్వహణాధజకారి తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు




**వెంకటాచలం, జనవరి 4, ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రధాన లక్ష్యంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం చెముడుగుంట గ్రామంలో గడప గడప కార్యక్రమంలో రెండో రోజు పాల్గొన్నారు. చింతాళమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రజలకు అందుతున్న పథకాలపై వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా, తెలుసుకోవడం, అందకపోతే వాటికి గల కారణాలను తెలుసుకుని అర్హులైన వారికి అందించడమే ప్రధాన ఉద్దేశమన్నారు. ఇళ్ల స్థలాలు లేని ప్రతి ఒక్కరికి స్థలాలు కేటాయించి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు. ఎటువంటి దళారులు, నాయకుల ప్రమేయం లేకుండా నేరుగా సంక్షేమ పథకాలు చేరవేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో పూర్తి స్థాయిలో సిమెంటు రోడ్లు, సైడ్ డ్రైన్‌లు పూర్తి చేశామన్నారు. రైతులకు కావలసిన అన్ని వసతులు అందజేస్తున్నామన్నారు. తహసీల్దారు నాగరాజు, సర్పంచు విజయమ్మ, కుంచె రమేష్, సూరి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు రాచర్ల రవికుమార్‌యాదవ్, జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి వెంకటశేషయ్య, కాకుటూరు మాజీ సర్పంచు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో మెలగాలి



**నెల్లూరు కార్పొరేషన్, జనవరి 4, ప్రభాతవార్త:** నగరపాలక సంస్థ పరిధిలోని వార్డు సచివాలయ కార్యదర్శులు విధుల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరిస్తూ క్రమశిక్షణగా మెలగాలని కమిషనర్ హరిత సూచించారు. స్థానిక 28/3 న్యూ మిలిటరీ కాలనీ వార్డు సచివాలయాన్ని కమిషనర్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. ఆస్తి పన్ను, యూజర్ చార్జీల వసూళ్లను సచివాలయ కార్యదర్శులు మరింత వేగవంతం చేయాలని సూచించారు. సచివాలయం కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండి క్షేత్ర స్థాయిలో సంక్షేమ పథకాలు అందేలా విధులు నిర్వర్తించాలని సూచించారు. జగనన్న భూ హక్కు పథకంలో భాగంగా రీ సర్వే పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. సచివాలయం కార్యదర్శులు తప్పనిసరిగా ప్రభుత్వం సూచించిన డ్రెస్ కోడ్ యూనిఫామ్ ధరించాలన్నారు.

# జిల్లాలో వేడెక్కిన రాజకీయం



**నంగం జనవరి 4 ప్రభాతవార్త** మాజీ మంత్రి,వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి కుండబద్దలు కొట్టినట్లు ప్రభుత్వంపై విమర్శలు చేయడం ,వెంటనే స ్పందించిన అధిష్టానం వెంకటగిరి నియోజకవర్గానికి నేదరుమల్లి రాంకుమార్‌రెడ్డిని ఇన్‌చార్జిగా నియమించడంతో జిల్లా రాజకీయాలలో ప్రకంపనలు ప్రారంభమయ్యాయి. ఈ పరిణామాలతో వలసలు కొనసాగే పరిస్దితి ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు

**ఐదు నియోజకవర్గాలలో పట్టున్న నాయకుడు ఆనం రామనారాయణరెడ్డి,**


ఈ పరిణామాల పట్ల ఆయన మౌనంగా ఉన్నా ఆయన వర్గీయులు మాత్రం జీర్ణించుకోలేకపోతున్నారు. ఆయన త్వరలో టిడిపి తీర్థం పుచ్చుకుంటురు అనే వార్తలు దావానంలా వ్యాపించాయి. రామనారాయణరెడ్డి టిడిపి లో చేరి నెల్లూరు టౌన్‌లో లేదా ఆత్మకూరులో పోటి చేస్తారన్న వాదనలు వినిపిస్తున్నాయి. త్వరలో చంద్రబాబునాయుడు నెల్లూరు పర్యటనలో రామనారాయణరెడ్డి పార్టీ కండువా కప్పించుకుంటారని ఆయన వర్గీయులు వా ్యఖ్యానిస్తున్నారు. ప్రస్తుతం ఆనం రామనారాయణరెడ్డి ఇంటి వద్ద ఆయన అభిమానుల తాకిడి ఎక్కువ ఉంది. ఆనం టిడిపిలోకి వెళితే జిల్లాలో వైసిపికి గట్టిదెబ్బ తగులుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మొదటి నుండి కూడా జిల్లా రాజకీయాలలో ఆనం కుటుంబానికి మంచి పట్టు ఉంది.వారిని నమ్ముకున్న వారికి అన్ని వేళలా అండగా నిలుస్తు రాజకీయాలలో తమదైన ముద్ర వేసుకున్నారు. ముందస్తు ఎన్నికలు రానున్నాయన్న సంకేతాలు వెలువడుతుండతున్న సమయంలో ఇలాంటి రాజకీయ పరిణామాలు చోటు చేసుకోవడం జిల్లాలో రాజకీయాలు వేడెక్కాయి. ఆనంకి ఆత్మకూరు,నెల్లూరు టౌన్ లో మంచి పట్టున్న విషయం తెలిసిందే.ఇప్పటికప్పుడు ఎన్నికలు పెట్టిన ఆయన అభిమానులు ఏ పార్టీలో ఉన ్న ఆయన వెంటే నడుస్తారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఏదిఏమైనప్పటికి వెంకటగిరి నియోజకవర్గానికి ఇన్‌చార్జిని పెట్టడంతో జిల్లా రాజకీయాలలో సమీకరణాలు మారే అవకాశం ఉందని చెప్పవచ్చు.

## అక్రమాలకు పాల్పడితే చర్యలు

**వరికుంటపాడు,జనవరి4ప్రభాతవార్త:**రెవెన్యూ సిబ్బంది వసూళ్ళు, అక్రమాలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని కందుకూరు సబ్‌కలెక్టర్ శోభిక పేర్కొన్నారు. బుధవారం మండలంలో ఆకస్మికంగా పర్యటించారు. ముందుగా తూర్పురొంపిదొడ్ల ఉన్నతపాఠశాలలో జరుగుతునన నాడు-నేడు పనుల్లో అదనపు తరగతి గదుల నిర్మాణంకోసం అవసరమైన ప్రభుత్వ భూమిని ఆమె పరిశీలించారు. ఆ భూమివివరాలను సబ్‌కలెక్టర్ కార్యాలయానికి పంపాలని తహసిల్దార్‌కు సూచించారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ఏవైనా సమస్యలుంటే తెలపాలన్నారు.

అనంతరం కార్యాలయంలో విఆర్‌ఒలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇటీవల ప్రభుత్వం అడిగిన అసైన్‌మెంట్ భూముల పంపిణీకోసం తహసిల్దార్ పంపిన లిస్టులను పరిశీలించి గ్రామాల వారీగా సమీక్షించారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతుల వద్ద నుడి వినతిపత్రాలను అందుకొని ఆయా సమస్యలను రెండువారాల్లో పరిష్కరించాలని తహసిల్దార్‌కు సూచించారు. ఏ అధికారి అయినా అవినీతికి పాల్పడితే కఠినచర్యలు తప్పవన్నారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ అబ్దుల్‌హమీద్ , సిబ్బంది పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన అల్లూరు గ్రామదేవతల గ్రామోత్సవం



**అల్లూరు, జనవరి 4 ప్రభాతవార్త** అల్లూరు గ్రామదేవతలైన శ్రీ గంగమ్మ, కళుగోళమ్మ, పోలేరమ్మ అమ్మవార్ల గ్రామోత్సవం మంగళవారం అర్ధరాత్రి విశేష పూల అలంకణ, విద్యుత్ దీపాలంకరణ, బాణాసంచాలు, మంగళవాయిద్యాల నడుమ బయలుదేరింది. ముందుగా పోలేరమ్మ అమ్మవారు పోలేరమ్మ ఆలయం నుండి ఊరు గ్రామంలోని నందిబొమ్మ సెంటర్‌కు చేరుకుంది.గ్రామదేవతలలో పెద్దవారైన శ్రీ గంగమ్మ, కళుగోళమ్మ, పోలేరమ్మ వరుస క్రమంలో గ్రామోత్సవానికి బయలుదేరే కార్యక్రమానికి మహిళలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు.ఊరు గ్రామానికి వచ్చిన గ్రామోత్సవ కార్యక్రమాన్ని పెద్ద సంఖ్యలో తిలకించారు. గ్రామ పురవీధుల్లోకి అమ్మవార్లు రాగానే నైవేద్యాలు సమర్పించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. పోలేరమ్మ అమ్మవారిని రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్ని శాఖల అధికారులు గ్రామోత్సవానికి ఎటువంటి ఆటంకాలు కలగకుండా సహకరించారు. మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి ముందుండి అమ్మవార్ల ఉత్సవాన్ని సంప్రదాయబద్ధంగా కొనసాగించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో సినీ నటులు హెర్బా పటేల్ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు విచ్చేశారు. ఉత్సవం ఘనంగా జరగడంతో ప్రజలు, అమ్మవార్ల భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.

# పిహెచ్‌సిలను తనిఖీ చేసిన డిఎంఅండ్‌హెచ్‌ఒ





**మర్రిపాడు,జనవరి4ప్రభాతవార్త:** జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి బుధవారం మర్రిపాడు పిహెచ్‌సిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా రికార్డులను పరిశీలించారు. పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ కల్పన, డాక్టర్ గోపినాథలను మండల ప్రజలకు అందుతున్న వైద ్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. మండలంలో జరుగుతున్న వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. జిల్లా ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ డాక్టర్ సి.దివ్య మాట్లాడుతూ వాటర్‌లో ఫ్లోరిన్‌శాతం అంచనా వేయుటకు గ్రామాల నుండి వాటర్ శాంపిల్స్ పంపాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో మండల ఆరోగ్యవ ఇస్తరణాధికారి జావిద్, ఆరోగ్య పర్యవేక్షకులు తిరుపతమ్మ, పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

**అనుమసముద్రంపేట్ట:** మండలంలోని చిరమన, ఏఎస్‌పేట గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను బుధవారం జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఒ జి.పెంచలయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయా పిహెచ్‌సిలలోని గదులను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఏఎస్‌పేటలో స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో విలేజ్ క్లినిక్‌ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసేలా చూడాలన్నారు. మిడ్‌లెవల్‌హెల్త్ ప్రొవైడర్ మొత్తం జిల్లాలో 475పోస్టులు ఖాళీలను పూర్తిచేశామన్నారు. మిగిలిన 22మందిని త్వరలో నియమిస్తారని తెలిపారు. ఏఎస్‌పేట పిహెచ్‌సి పరిధిలో సిబివరంలో ఎంఎల్‌హెచ్‌పి పోస్టుఖాళీగా ఉందని వారం రోజుల్లో భర్తీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో ఫ్లోరసిస్ వ్యాధికి సంబంధించి న సుమారు 400గ్రామాలను గుర్తించామని, నీటి శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌టెస్టులు నిర్వహించడం జరుగుతుందనా ్నరు. గ్రామాల్లో ఫ్లోరోసిస్ కేసులను గుర్తించి వారికి తగిన సలహాలు ఇవ్వాలన్నారు. పిహెచ్‌సిల్లో కాన్పులు జరగాలని ల్యాబ్‌టెస్టులు పెంచాలన్నారు. హసనాపురంలో పిహెచ్‌సి ఉప కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఏఎస్‌పేట పిహెచ్‌సిలో రోగులను పలుకరించి సక్రమంగా సేవలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ఫ్లోరోసిస్ డాక్టర్ సి.హెచ్‌దివ్య, ఏఎస్‌పేట , చిరమన వైద్యాధికారులు సురేష్‌కుమార్, రంతున్నీసాబేగం , మంజులమ్మ ఎంపిహెచ్‌ఇఒ ముజీబ్ సిహెచ్‌ఒ దేవసేన, పిహెచ్‌ఎన్ వి.జ్యోతి సిబ్బంది పాల్గొన్నారు.

## అవ్వాతాతల ఆనందమే జగనమోహన్‌రెడ్డి లక్ష్యం



**విడవలూరు జనవరి 4 ప్రభాతవార్త:** మండలకేంద్రమైన విడవలూరులో ఎంపిడిఒ కార్యాలయంలో కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి చేతుల మీదుగా పెన్షన్ల వారోత్సవాల కార య్రక్రమాన్ని నిర్వహించారు. ఈ కార య్రక్రమంలో ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి మాట్లాడుతు గత ప్రభుత్వంలో పెన్షన్ దారులు పెన్షన్ తీసుకోవాలంటే నానా ఇబ్బందులు పడేవారని అన్నారు. వైసిపి ప్రభుత్వం హయాంలో వాలింటరీలు ఇంటి వద్దకు తీసుకొని వెళ్లి ఇస్తున్నారని అన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇస్తునా ్నమని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అవ్వాతాతలను అప్యాయతగా పలకరిస్తు పెన్షన్లు అందజేశారు. ఈకార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ వీర చలపతిరావు, ఎంపిడిఒ సుబ్రమణ్యం, తహసిల్దారు చంద్రశేకర్, సిఐ కోటేశ్వరరావు, ఎస్ఐ ఆనంద్ బాస్కర్‌బాబు, మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, గౌరవాధ్యక్షులు నవీన్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, పలువురు ప్రజాప్రతినిదులు పాల్గోన్నారు.

## విద్యార్థులకు ఉచిత కంటి వైద్యపరీక్షలు



**విడవలూరు జనవరి 4 ప్రభాతవార్త:** విడవలూరు మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్ట్యూట్ వారిచే ఉచిత వైద్యశిబిరం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో బిసి, షుగర్, ఈసీజి, నిర్ధారణతోపాటు క్యాన్సర్‌పై అవగాహన సదస్సును నిర్వహించి ఉచితంగా మందులను పంపీణి చేశారు. ఈకార్యక్రమంలో మెడికవర్ హాస్పటల్ డాక్టర్ చంద్రశేఖర్, మెడికల్ అంకాలజిస్టు శ్రీవిద్య, డి ఎం ఒ వాసు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గోన్నారు.

## పెన్షన్లు పంపిణీ



**చేజర్ల, జనవరి4ప్రభాతవార్త:** మండలంలో నూతనంగా మంజూరైన పెన్షన్లను బుధవారం చేజర్ల జడ్పీటిసి సభ్యులు పీర్ల పార్థసారధి ఆదూరుపల్లిలో పంపిణీ చేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాలు అమలులో భాగంగా పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం పెన్షన్లు అందజేస్తుందన్నారు. అందులో భాగంగా అర్హులైన వారికి కొత్తగా మంజూరైన పెన్షన్లను ఆయన అందజేశారు. ప్రభుత్వం పనితీరుపై సమీక్షించడంతోపాటు సమస్యల గురించి తెలుసుకొని పరిష్కరించే దిశగా ప్రయత్నాలు ప్రారంభిస్తామన్నారు. ఇందుకోసం మండలంలోని అన్ని శాఖల అధికారులతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ ఎన్.విజయలలిత, ఎంఇఒ పంచాగ్నుల కళాధర్, ఆర్ఐ సుమతి, మండలంలోని అన్ని శాఖల అధికారులు , ఆదూరుపల్లి సర్పంచ్ చేవూరు నారాయణమ్మ, పంచాయతీ కార్యదర్శి అక్కి ఆంజనేయులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పొంగూరు హరీష్, వెల్ఫేర్ అసిస్టెంట్ కారుమంచి నరేంద్ర, డిజిటల్ అసిస్టెంట్ జి.వినోద్‌కుమార్, అగ్రికల్చర్ అసిస్టెంట్ కిరణ్, మహిళా సంరక్షణా కార్యదర్శి రాజకుమారి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జ్యోతిలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు తలపల పాపమ్మ, పి.కృష్ణవేణి, పి.లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల హక్కుల్ని కాలరాస్తే ఉద్యమం తప్పదు



**కావలి, జనవరి 4 ప్రభాతవార్త:** మున్సిపల్ కార్మికుల హక్కుల్ని రాలరాస్తే ప్రభుత్వం కళ్లు తెరిచేలా ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర అధ్యక్షులు రంగనాయకులు హెచ్చరికలు చేశారు. కావలి పట్టణంలోని డికె కమ్యూనిటీ హాలులో బుధవారం మున్సిపల్ కార్మికుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. కావలి మున్సిపాల్టీలో మున్సిపల్ కార్మికుల పట్ల వేధింపులు వున్నాయన్నారు. జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న బొడ్డు మహేష్ కార్మికులపై పెత్తనం చెలాయిస్తున్నాడన్నారు. కార్మికులకు అదనపు బాధ్యతలు ఇచ్చి ఇబ్బందులు పెడితే ఆందోళన తప్పదన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు కల్లూరు జాన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుంజి కిషోర్, అధ్యక్షులు ఆదినారాయణ, గౌరవాధ్యక్షులు మల్లు అంకయ్య, నాయకులు వై.ప్రభావతి, టి.రమాదేవి, డి.రాజేష్. రవికాంత్, టి.రవిప్రకాష్ తదితరులు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు.

## భవితా కేంద్రంలో బ్రెయిలీ దినోత్సవం



**కొండాపురం, జనవరి 4 ప్రభాతవార్త:** కొండాపురం మండలంలోని బోయిళ్ళవారిపాలెం గ్రామంలో వున్న నాన్ భవితా కేంద్రంలో బుధవారం బ్రెయిలీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండాపురం పాఠశాల కాంప్లెక్స్ వైస్ చైర్మన్ వెంకటయ్య పాల్గొని మాట్లాడారు.
ప్రపంచంలోని అంధుల కోసం ఒక లిపిని తయారు చేసి వారి జీవితాల్లో బ్రెయిలీ వెలుగులు నింపారన్నారు. ఈ కార్యక్రమంలో ఐఇఆర్‌టి విజయ్‌కుమార్, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## వైయస్ఆర్ నూతన ఫించన్ పంపిణీ



**కొడవలూరు జనవరి 4 ప్రభాతవార్త:** నేను తెలుగుదేశంపార్టీలో ఉన్నప్పుడు జన్మభూమి కార్యక్రమంలో పెన్షన్‌కు అర్హులైన కొత్త వారు ఉన్నప్పటికీ పెన్షన్ తీసుకోవాలంటే, పెంక్షన్ తీసుకుంటున్నా వారు మరణిస్తే తప్ప కొత్తవారికి అవకాశం ఉండేతి కాదు దీనికి మేమంతా సిగ్గు పడేవాళ్ళం అని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి అప్పటి రోజులను గుర్తు చేసుకున్నారు. కొడవలూరు మండల కేంద్రంలో ఎంపిడీవో కార్యాలయం నందు బుధవారం వైయస్ఆర్ నూతన ఫింఛన్ పంపిణీ కార్యక్రమం ఎంపిడీవో సుబ్రహ్మణ్యం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి విచ్చేశారు. నూతన పెన్షన్ లబ్ధిదారులకు ఆయన చేతుల మంజూరైన పెన్షన్ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నూతన ఫించన్లు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో, మానిఫేస్టోలో చెప్పన విధంగా పార్టీ అధికారంలో రాగానే విడతల వారిగా లబ్ధిదారులకు ఫించన్లు ఇవ్వలని నిర్ణయం తీసుకొవడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జనవిర 1 తేది నుంచి రాష్ట్రంలో పెన్షన్ లబ్ధిదారులకు 2750 రూపాయలు చొప్పున ఇవ్వాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకొవడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి చెప్పిన విధంగా అర్హులైన ప్రతిఒక్కరికి పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో పార్టీలకు అతీతంగా దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా జగన్మోహన్‌రెడ్డి పరిపాలన చేస్తున్నారు అని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు మాట్లాడేరు, ఈ కార్యక్రమంలో తహసిల్దారు రమాదేవి, మండల అధికారులు, మండల కన్వీనర్ గంధం వెంకట శేషయ్య, జెడ్పీటీసీ సరోజమ్మ, ఎంపిపి. గాలిజ్యోతి. నాయకులు కాకి శ్రీనివాసులు ఇసనాక సనీల్‌రెడ్డి, మారంరెడ్డి రంగారెడ్డి , నాగిరెడ్డి రమేష్, , మల్లి, రామిరెడ్డి రాజేష్, నార్త్‌రాజుపాలెం సర్పంచ్ సుప్రియ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, లబ్ధిదారులు తదితరులు పాల్గోన్నారు.

## రాక్షసపాలనలకు చరమగీతం పాడేందుకు యువత సన్నదం కావాలి



**నెల్లూరు, జనవరి4 ప్రభాతవార్త-విద్య :** రాష్ట్రంలో సాగుతున్న వైకాపా రాక్షస పాలకు చరమగీతం పాడేందుకు యువత సన్నదం కావాలని జనసేన జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి పేర్కొన్నారు. బుధవారం నగరంలోని స్థానిక ఆపార్టీ జిల్లా ప్రధానకార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో ఆకాచక పాలన సాగుతుందన్నారు. గొంతెత్తి ఎదిరించిన వారిపై ఈ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తప్పుడు కేసులు పెట్టంచివరిని ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఇంటిపన్ను, రిజిస్ట్రేషన్స్ చార్జీలపెంపు, నితా ్యవసరాల దరలు, పెట్రో, గ్యాస్, డీజిల్, వంటి అనేక సమస్యలతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతుంటే చోద్యం చూసు ్తన్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మెహన్‌రెడ్డినే అని ఏద్దేవా చేశారు. అవగాహనలేని, అర్ధంకాని సంక్షేమపదకాలతో రాష్ట్రాన్ని అపులపాలు చేశారన్నారు. ముఖ ్యమంత్రి తీసుకునే అనాలోచిత, ఏకపక్ష నిర్ణయాల వలన రాష్ట్రాబివృద్ధి తిరోగమనంలోకి పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. జనసేన నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు మాట్లాడుతు రాష్ట్రం విపత్కర పరిస్థిల్లో ఉందని, ఆర్ధిక సంక్షభంలో కూరుకుపోయిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలుకూడా సరైన సమయానికి ఇవ్వలేని దుస్ి్థతలో ప్రభుత్వం ఉందని దుయ్యబట్టారు. నిరంకుశపాలకు నిలువెత్తు నిదర్శనం రాష్ట్రంలోని వైకాపా పాలన అని దీనిని అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేయగల సత్తా యువతకే ఉందన్నారు. రాజకీయాల్లో యువత రాణించానలి కోరారు. యువతను రాజకీయాలవైపు ఆకర్షితులను చేయటంలో భాగంగా తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఈనెల 12న శ్రీకాకుళంలో నిర్వహించ తలపెట్టిన యువశక్తి కార్యక్రమానికి జిల్లాలోని యువత కుల, మత, ప్రాంత బేదాలు లేకుండా పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయ్యాలని కోరారు. ఈ మేరకు యువశక్తి వాల్ పోస్టర్‌ను నాయులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొలా విజయలక్ష్మీ, జిల్లా ఉపాధ్యక్షులు బద్దిపూడి సుధీర్, అధికార ప్రతినిధి కలువాయి సుధీర్, కార్యదర్శి షేక్.ఆలియా, మహిళా నేతలు శ్రీగౌరి, ఉమాదేవి, వరలక్ష్మీ , నాయకులు సులా ్తన్, కరీమ్, ఉదయ్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుపై ప్రసన్న అనుచిత విమర్శలు సరికాదు



ఇందుకూరుపేట జనవరి 4 ప్రభాతవార్త: కొత్తూరు టిడిపి కార్యాలయంలో టిడిపి అద్యక్షులు అర్.వీరేంద్ర చౌదరి మీడియా సమీక్ష సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇటీవల మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు కోవూరు నియోజకవర్గంలో ఇదేం ఖర్మ ప్రచారం సందర్భంగా టిడిపి నాయకుల మీద వైసిపి ఎమ్మెలే ్య నల్లప రెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన అనుచిత విమర్శలు సరికాదని అన్నారు. కోవూరు పర్యటనలో జనం లేరని విమర్శించారని అన్నారు. ఆరోజు జనస్పందన గురించి ఆయన అనుచరులను అడిగి తెలుసు కోకుండా జనం లేరని అనడం సబబుకాదని అన్నారు. ఒక్క ఇందుకూరుపేట మండలం నుండి సుమారు 6 వేల మంది టిడిపి శ్రేణులు హాజరైనట్లు తెలిపారు. జనస్పందన చూసి ప్రసన్న కుమార్‌రెడ్డికి మతిచెడి అవా కులు, చెవాకులు మాట్లాడుతున్నారని పేర్కున్నారు. కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పరిపాల న కాలంలో ఎలాంటి అవినీతి ఆరోపణలు లేవని గుర్తు చేశారు. కోవూరు నియోజకవర్గంలో ఇసుదోపి డి ఎమ్మెల్యేకి తెలిసే జరుగుతుందని అన్నారు. ఇందుకూరుపేట మండలంలో అక్రమంగా టిప్పర్ల ద్వారా ఇసుక దోపిడి జరగడాన్ని ఈసందర్భంగా వివరించారు. తాను జమీందార్ అని చెప్పుకునే ప్రసన్నకుమార్‌రెడ్డి బాధ్యతగా వ్యవహారించాలని తమ అధినేతను ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే పరిణామాలు వేరుగా ఉంటాయని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మండల గ్రామాల నుండి టిడిపి స్ధానిక నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గోన్నారు.

## దేశం నేతలు ఉనికి కోసం ఎమ్మెల్యేపై అవాకులు, చెవాకులు పేలితే సహించం



**కావలి, జనవరి 4 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ నేతలు ఉనికి కోసం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిపై అవాకులు, చెవాకులు పేలితే సహించేది లేదని వైసిపి దళిత నేతలు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. కావలి పట్టణ ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం వైసిపి దళిత నేతలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైసిపి దళిత నేతలు కుందుర్తి శీనయ్య, కుందుర్తి కామయ్య, గంధం ప్రసన్నాంజనేయులు, పరుసు మాల్యాద్రి, కందుల శ్రీనివాసులు, అక్కిలిగుంట మాల్యాద్రి తదితరులు మాట్లాడారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రపై విమర్శనాస్త్రాలు సంధించారు. బీద రవిచంద్ర ఎక్కడ కాలు పెడితే అక్కడ గొడవలు సృష్టిస్తారన్నారు. దళిత అధికారులపై బీద రవిచంద్ర హెచ్చరికలు తాము సహించమన్నారు. పైడి హర్ష సంఘటనలో కావాలని ఎమ్మెల్యేను, పోలీసులపై ఫిర్యాదు చేయడం దుర్మార్గమన్నారు. ఉలవపాళ్ళ దగ్గర దళిత యువకుడు తేజపై జరిగిన దాడిలో మహేష్‌నాయుడుపై కఠిన చర్యలు గైకొనాలని వైసిపి నేతలం డిమాండ్ చేస్తున్నామన్నారు. కావలి ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్‌రెడ్డి మంచి నాయకుడు అని ఈ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్నారని అలాంటి మంచి వ్యక్తిని పనిగట్టుకొని విమర్శించడం మంచిపద్దతి కాదని తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు.

## నేడు మనుబోలుకు వ్యవసాయ మంత్రి కాకాణి రాక

**మనుబోలు, జనవరి 4 ప్రభాతవార్త:** మనుబోలు డిపిఆర్ కళ్యాణమండపంలో గురువారం జరిగే వైఎస్ఆర్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి విచ్చేస్తున్నారని ఉపసర్పంచ్ కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.
పెంచిన వైఎస్ఆర్ పెన్షన్ కానుకను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వైసిపి నాయకులు జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# సంక్షేమం, అభివృద్ధి జగనన్న లక్ష్యం


**మర్రిపాడు, జనవరి4ప్రభాతవార్త:** రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కంపసముద్రం సచివాలయ పరిధిలో చాబోలులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక నాయకులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు.
అనంతరం ఎమ్మెల్యే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రభుత్వం ఆ కుటుంబానికి నవరత్నాల్లో భాగంగా అందజేసిన సంక్షేమ ఫలాలను వివరించారు.
ఈసందర్భంగా విలేకర్లతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఓవైపు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి మాత టప్పకుండా జనవరి నెలలో పెన్షన్లు 2500నుండి 2750రూపాయలకు



పెంచి అందజేశారన్నారు. ఈసందర్భంగా గ్రామంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తేగా రెవెన్యూ అధికారులకు వాటిని పరిరక్షించాలని సూచించారు. నాలుగు దశాబ్దాల సుదీర్ఘచరిత్ర కలిగిన మేకపాటి కుటుంబానికి తమ సొంతమండల మైన మర్రిపాడుకు విడదీయరాని బంధం ఉందన్నారు. గతంలో ఉదయగిరి నియోజకవర్గంలో ఉన్న మర్రిపాడును నియోజకవర్గ విభజనలో భాగంగా ఆత్మకూరులో కలిసిందన్నారు. దీంతో ఆత్మకూరు నియోజకవర్గం తమ కుటుంబాన్ని ఆదరించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడి నాగమణి, పలు శాఖల ఎఇలు, మండల కన్వీనర్ బొర్రా సుబ్బారెడ్డి, వైసిపిమండల నాయకులు జి . శ్రీ ని వా స్ ం ల ం నా య్ ు డ్ ం , కె.శ్రీనివాసులునాయుడు, ఎస్.శ్రీధర్‌రెడ్డి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# అర్హులందరికి పెన్షన్లు పంపిణి

**కలువాయి జనవరి 4 ప్రభాతవార్త:** మండలంలో నూతనంగా మంజూరైన 258 పెన్షన్లను అర్హులైన వారందరికి మాజీ మంత్రి వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామానారాయణరెడ్డి చేతులు మీదుగా పంపీణి చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు బుధవారం జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అర్హులదరికి పెన్షన్ల పంపీణి కార్యక్రమానికి ఆనం పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా్డుతు రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికి పెన్షన్లు పంపీణిలో భాగంగా మండలంలో 15 సచివాలయాల పరిధిలో 258 మందికి నూతన పెన్షన్ల మంజూరులో వృద్దులకు 113, వితంతువులకు 78 వికలాంగులకు 40, డప్పుకళాకారులకు 24, చేతివృత్తి పనుల వారికి 2 , ఒంటరి మహిళలకు -1 వారిని గుర్తించి



అందించడం జరిగిందని అన్నారు. ఇప్పటి వరకు మండలంలో 6 వేల 440 మందికి లబ్దిదారులకు పెన్షన్లు అందించడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా గతంలో పెన్షన్లు అందుకుంటున్న వారికి వివిధ కారణాల చేత 139కి అనర్హత నోటీసులు జారి చేయడం జరిగిందని వీటిలో 83 మందికి అర్హత కలిగినట్లు ఉందని అన్నారు. ఈనెల 5 వతేదిన మిగిలిన పెన్షన్ల లబ్దిదారులు సంబంధిత అధికారులకు అర్హతకలిగిన పత్రాలు అందించి లబ్ది చేకూరే విధంగా చేసుకోవాలని అన్నారు. అనంతరం ఇటీవల ఎంపికైన ఆశావర్కర్లకు ఆనం చేతులు మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో జడ్‌పిటిసి అనీల్‌కుమార్‌రెడ్డి, ఎంపిపి ఆర్ లక్ష్మీదేవి, వైస్ ఎంపిపి పంగా పెంచలనరసారెడ్డి, సొసైటీ అధ్యక్షులు చల్లా సుబ్బరామిరెడ్డి, పార్టీ కన్వీనర్ మాకీరెడ్డి వెంకటకృష్ణారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు షేక్ రఫీ అహ్మద్, ఎంపిటిసిలు , సర్పంచ్‌లు, సచివాల య కన్వీనర్లు, వాలింటరీలు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బ్రెయిలీ జన్మదిన వేడుకలు

**చేజర్ల, జనవరి4ప్రభాతవార్త:** అంధులకోసం ప్రత్యేక లిపిని రూపొందించిన లూయీ బ్రెయిలి జన్మదినోత్సవాన్ని చేజర్లలో ఘనంగా నిర్వహించారు. చేజర్లలోని భవితకేంద్రంలో బుధవారం బ్రెయిలీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల విద్యాశాఖాధికారి పంచాగ్నుల కళాధర్ మాట్లాడుతూ అంధులు చదువుకొని వృద్ధి చెందాలనే లక్ష్యంతో వారికోసం ప్రత్యేక లిపిని సృష్టించిన సృష్టికర్త లూయీబ్రెయిలీ అభినందనీయుడన్నారు. చేజర్ల ప్రాథమిక పాఠశాల మెయిన్ ప్రధానోపాధ్యాయులు తోపుగుంటమోహన్, ఐఇఆర్‌పిలుఎస్.కె.మస్తాన్‌వలి, తాటికొండ పద్మ పాల్గొన్నారు.

## ఊరిబిండిని కలిసిన సోమశిల వైసిపి నాయకులు

**అనంతసాగరం, జనవరి4ప్రభాతవార్త:** అనంతసాగరం మండల వైసిపి నాయకులు , ప్రముఖ కాంట్రాక్టర్ ఊరిబిండి ప్రభాకర్‌రెడ్డిని బుధవారం నెల్లూరులోని ఆయన క్యాంప్ ఆఫీస్‌లో సోమశిల వైసిపి నాయకులు కలిశారు. ఈసందర్భంగా వైసిపి నాయకులు ఊరిబిండిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామంలోని విషయాలపై చర్చించారు. ఈకార్యక్రమంలో గ్రామ సచివాలయ కన్వీనర్ ముక్కు మస్తాన్‌గౌడ్, వైసిపి నాయకులు మస్తాన్‌గౌడ్, వైసిపి నాయకులు బైనబోయిన పెద్ద పుల్లయ్య, గుండుబోయిన వెంకటరమణ, గుండుబోయిన శివయ్య, ముస్లింమైనార్టీ నాయకులు షేక్ కాలేషా, షేక్ షరీఫ్, తమ్మిశెట్టి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ నమోదు మరింత వేగవంతం కావాలి



**కోవూరు, జనవరి 4 ప్రభాతవార్త:** ఆయుష్మాన్ భారత్ నమోదు కార్యక్రమాన్ని వలంటీర్లు మరింత వేగవంతం చేయాలని ఎంపీడీవో శ్రీహరి పేర్కొన్నారు. కోవూరులోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ ఆయుష్మాన్ భారత్ నమోదు కారణంగా ప్రజలకు అనేక ఉపయోగాలు కూడా ఉన్నాయన్నారు. మొత్తం కోవూరు మండలంలో 31,138 మందికి ఆయుష్మాన్ కార్డులు నమోదు చేసుకోవాల్సి ఉండగా.. బుధవారం నాటికి 17,575 మందికి నమోదు చేయడం జరిగిందన్నారు. మిగిలిన కార్డులను యుద్ధప్రాతిపదికన నమోదు చేసేలా సంబంధిత పంచాయతీ కార్యదర్శులు కూడా చొరవ తీసుకోవాలన్నారు.

## దేవాలయ అభివృద్ధికి భారీ విరాళం

**కందుకూరు, జనవరి4, ప్రభాతవార్త:** ఉలవపాడు మాజీ మండల అధ్యక్షులు గడ్డం శ్రీనివాసరావు దేవాలయాల అభివృద్ధికి భారీ విరాళం అందించారు. కందుకూరు అంకమ్మతల్లి దేవాలయ పున:నిర్మాణానికి ఆయన 50,116లను అభివృద్ధి కమిటీ సభ్యులకుబుధవారం అందజేశారు. అలాగే కృష్ణాజిల్లా మచిలీపట్నం సమీపంలో గూడూరు వద్ద 108అడుగుల బాబా స్తూపానికి మరో 50,116లను ఆయన సతీమణి సబిత విరాళాన్ని ఇచ్చారు. రామ్‌రతన్‌జీ ఆశ్రమంలో నిర్మాస్తున్న ఈ స్తూప నిర్మాణానికి శ్రీనివాసరావు కుటుంబసభ్యులు ముందుకు వచ్చి శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డిసమక్షంలో ఈ విరాళాలను సంబంధిత కమిటీ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో కొండూరి వసంతరావు, సూరం వేణుగోపాల్‌రెడ్డి, దామా వెంకయ్య, ఎనిమిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాసరావు కుటుంబసభ్యులు హాజరైయ్యారు.

## సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి



**కోవూరు, జనవరి 4 ప్రభాతవార్త :** చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి వారోత్సవాల సందర్భంగా బుధవారం కోవూరులోని లక్ష్మీనగర్‌లో ఉన్న ఫంక్షన్ హాల్‌లో కోవూరు మండల బీటీఏ శాఖ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా బీటీఏ రాష్ట్ర మహిళా కార్యదర్శి స్టెల్లా , జిల్లా గౌవాధ్యక్షులు చిన్నయ్యలు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలేను ప్రతి ఉపాధ్యాయుడు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీటీఏ కోవూరు మండల అధ్యక్షుడు ఎస్ బాబు, మండల ప్రధాన కార్యదర్శి ఎంపీ నరసింహులు, బీటీఏ రాష్ట్ర నాయకులు టి. వేణుగోపాల్, పి. ఆదినారాయణ, తదితరులు ఉన్నారు.

## సభ విజయవంతం కావడంతో వైసీపీలో వణుకు ప్రారంభం



**కోవూరు, జనవరి 4 ప్రభాతవార్త :** కోవూరులో ఇటీవల జరిగిన చంద్రబాబు రోడ్‌షోకు ఊహించని విధంగా వేలాది మంది హాజరు కావడంతో అధికార పార్టీలో వణుకు ప్రారంభమై ఎన్నడూ లేని విధంగా రోడ్‌షోలకు జీవోలు తేవడం ముఖ్యమంత్రి అవివేకానికి నిదర్శమని మండల పార్టీ టీడీపీ అధ్యక్షుడు మల్లారెడ్డి తెలిపారు. కోవూరులోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సభకు 10 వేల మంది పైగా ప్రజలు హాజరైతే దానిని చూసి ఓర్చుకోలేక వైసీపీ నాయకులు తమ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను విమర్శించడం ప్రతిపక్ష పార్టీగా తమకు హక్కు ఉందన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో ఇది ముఖ్యంగా ఉందన్నారు. చంద్రబాబు ప్రసంగానికి వేలా మందిగా హాజరైన ప్రజల్లో ఉత్సాహం వెల్లివిరిసిందన్నారు. ఇటువంటి సమయంలో వైసీపీ నాయకులు లేనిపోని విధంగా మాట్లాడడం తగదన్నారు. తాము సూటిగా ఈ ప్రభుత్వానికి ప్రజాప్రతినిధులను కొన్ని ప్రశ్నలు అడుగుతున్నామని, వాటికి సమాధానం ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేశారా అని ప్రశ్నించారు. ఒకవైపు కూరగాయల షాపుల్లో కూడా డిజిటల్ పేమెంట్లు ఉంటే బ్రాందీ షాపుల్లో ఎందుకు అమలు చేయడంలేదన్నారు. తెలుగుదేశం ప్రభ్వుం ఇసుకను ఉచితంగా ప్రజలకు అందిస్తే ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం ఇసుక ద్వారా కోట్లాది రూపాయలు కొల్లగొట్టడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. డెల్టా ప్రాంతం రైతాంగానికి గత సీజన్‌లో తోలిన ధాన్యానికి సంబంధించి రవాణా ఖర్చులు నేటికీ ఇవ్వలేనిది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఆర్‌బీకేలు రైతు భక్ష కేంద్రాలూ మారిపోయాయన్నారు. ఈ మూడు సంవత్సరాల కాలంలో వైసీపీ పాలనలో ఏ రైతు కూడా సంతోషంగా లేరని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. అర్హత కలిగిన అవ్వా తాతలకు కుంటి సాకులతో పింఛన్లు తొలగించడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. వీటన్నింటికీ సమాధానం ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు బాలరవి, నాటకరాణి వెంకట్, బి. విజయ్‌కుమార్, సూరిశెట్టి శ్రీనివాసులు, వై. వెంకటరమణమ్మ, హరిబాబు, మహేష్, శ్యామ్, రవీంద్రరెడ్డి, మురళి, ప్రసాద్, మస్తాన్, తదితరులు ఉన్నారు.

## చిన్నారికి కాలేయ మార్పిడికి ఆర్థిక సాయంచేయండి



**నెల్లూరుటౌన్, జనవరి 4, ప్రభాతవార్త:** తన తొమ్మిది నెలల చిన్నారి కాలేయం వ్యాధి సోకి ప్రాణాపాయంతో కొట్టుమిట్టాడుతోంది. దాతలు మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం చేసి తన బిడ్డ ప్రాణాలను నిలబెట్టాలని శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గ వాసిలి గ్రామానికి చెందిన నారా నందిని వేడుకుంటున్నారు. బుధవారం నెల్లూరు నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆమె ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాము అత్యంత నిరుపేద కుటుంబానికి చెందిన వారమని, దినసరి కూలీ పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నామని, ఈ క్రమంలో తన బిడ్డకు కాలేయం వ్యాధి వచ్చిందని ప్రముఖ వైద్యులు నిర్ధారించారని విలపించారు. లివర్ మార్పిడికి రూ. 17 లక్షలు ఖర్చవుతుందని, చెన్నైలోని గ్లెనేగల్ గ్లోబల్ హెల్త్ సిటీ వైద్యులు చెప్పారని పేర్కొన్నారు. ఆపరేషన్ చేసి లివర్ మార్పిడి ఫిబ్రవరి 8వ తేదీ లోగా చేయాలని చెప్పారని నందిని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 10 లక్షల ర ఊపాయలు మంజూరైందని, మిగతా ఏడు లక్షల రూపాయలు ఖర్చవుతుందని ఈ సహాయాన్ని మనసున్న వారందరూ దయతలచి నా బిడ్డ ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడమని దాతలను వేడుకున్నారు. తన ఫోన్ పే నెంబరు 91776 74074ను సంప్రదించి ఆపన్నహస్తం అందించాలని వేడుకున్నారు.

## జీవో రద్దు చేయాలంటూ నిరసన




**నెల్లూరు జనవరి 4, ప్రభాతవార్త–వైద్యం:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా. లోకేష్ ఈ నెల జనవరి 27 నుండి చేపట్టనున్న పాదయాత్రను విజయవంతం చేయాలని కోరుతూ యువగళం పోస్టర్‌ను విడుదల చేస్తున్నామని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ అధ్యక్షుడు ధర్మవరం. సుబ్బారావు పేర్కొన్నారు. బుధవారం నగరంలోని నర్తకిసెంటర్‌లో ధర్మవరం. సుబ్బారావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల్పరించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ యువతకు అండగా నిలబడాలన్న ఉద్దేశ్యంతో యువత హక్కులు, వారి సమస్యలపై పోరాటం చేసేందుకు లోకేష్ ఈ పాదయాత్రను చేపట్టడం జరిగిందన్నారు. ఈ తరుణంలో పాదయాత్రను, ఇదేం ఖర్మ–మన రాష్ట్రానికి కార్యక్రమాలను సైతం అడ్డుకునేందుకు, పిచ్చి తుగ్లక్ జగన్ జీవో నంబర్–1ని విడుదల ఆ కార్యక్రమాలను అడ్డుకోవాలని చూస్తున్నాడన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి జగన్ పాదయాత్రలో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకపోగా నిరసన, ధర్నా, సమావేశాలు, సభలను జరపకూడదని, దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఈ రాష్ట్రంలో ఆంక్షలు విధిస్తున్నాడని మండిపడ్డారు. యువతకు నాలుగు లక్షలు ఉద్యోగాలు ఇస్తానని ఎన్నికల్లో యువతకు హామీ ఇచ్చి గెలిచిన ఆయన, టీడీపీ హయాంలో ఇస్తున్న నిరుద్యోగభృతిని ఆపేశాడని సుబ్బారావు ఆరోపించారు. జగన్ ఎన్నికల్లో ఇచ్చిన నెరవేర్చాలని లోకేష్ చేపట్టిన 400రోజులు పాటు, 4వేల కిలోమీటర్లు మేర కుప్పం నుండి శ్రీకారం చుట్టి పాదయాత్రను ప్రారంభించనున్న లోకేష్‌ని ప్రతి ఒక్కరు ఆశీర్వదించి మన రాష్ట్రాన్ని మనమే రక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధర్మవరం. గణేష్‌కుమార్, కంచి. మల్లిఖార్జునరెడ్డి, మహంకాళి. వెంకటరమణయ్య, ఎనికిపాటి. చెంగయ్య, కె. భాస్కర్, సిద్ధకళాచారి, ఏలూరుబాబు, చిలకపాటి. మధు, కోవురు. ప్రసాద్, సీమకుర్తి. వెంకటేశ్వర్లు, ఖజానా. బ్రహ్మయ్య, కోటపాటి. రాజ, కె. సుధా, పోలినేని. నాగేశ్వరరావు, వీరమల్లు. చంద్ర, పి. రమేష్, పి. రాజ తదితరులు పాల్గొన్నారు.

## నీకు అండగా మేమున్నాం



**నెల్లూరు జనవరి 3, ప్రభాతవార్త–వైద్యం:** దగదర్తి మండలం ఉలవపాళ్ళ గ్రామానికి చెందిన గోచిపాతల. తేజ అనే దళిత విద్యార్థిపై దాడి చేసిన స్థానిక నేత మహేష్‌నాయుడుపై హత్యాయత్నం, అట్రాసిటీ కేసును నమోదు చేయాలని సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక, అధ్యక్షుడు పందిటి. సుబ్బయ్య, పల్లాల. శ్రీనులు డిమాండ్ చేశారు. పెద్దాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత విద్యార్థి తేజను మంగళవారం వారు పరామర్శించి, తేజకి నీకు అండగా మేమున్నామని వారు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ విద్యార్థి పేదరికంతో పెట్రోల్ బంకులో పని చేస్తున్నాడన్నారు. అక్కడ పెట్రోల్ కోసం వచ్చిన మహేష్‌నాయుడు డ్రైవర్‌తో ఆ విద్యార్థి మాట్లాడుతూ ఫోన్ పేలేదు, స్కాన్ ఉందని చెప్పినా వినకుండా పెట్రోల్ పట్టాలని బెదిరించాడన్నారు. పెట్రోల్ పట్టలేదని డ్రైవర్ తమ యజమానికి ఫోన్‌లో చెప్పాడన్నారు. దీంతో మహేష్‌నాయుడు వచ్చి మారణాయుధాలతో ఆ విద్యార్థిపై దాడి చేసి గాయపరచడం దారుణమన్నారు. ఎస్పీ, కలెక్టర్ స్పందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. ఇదే సందర్భంలో బాధితుడు తేజ మాట్లాడుతూ తనతో దగదర్తి ఎస్సై సుమన్ ఫోన్‌లో మాట్లాడుతూ పెద్దవారితో మాట్లాడే పద్ధతి తెలియదా అంటూ నీ సంగతి తేలుస్తానంటూ బెదిరించాడన్నారు. అందువల్ల మహేష్‌నాయుడుతోపాటు అతనికి సపోర్టుగా నిలిచిన ఎస్సైపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ పరామర్శలో తాడిపర్తి. రఘు, సాల్మన్‌రాజు, బద్దిపూడి. వెంకటరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జీజీహెచ్‌లో ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక ఓపీ వార్డు




**నెల్లూరు జనవరి 4, ప్రభాతవార్త–వైద్యం:** దర్గామిట్టలో ఉన్న సర్వజన ఆసుపత్రి (పెద్దాసుపత్రి)లో ఈహెచ్‌ఎస్ ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు స్పెషలిస్టు డాక్టర్లతో దీర్ఘకాలిక వ్యాధులున్న వారికి వైద్య సేవలందించేందుకు ప్రత్యేక ఓపీ (అవుట్ పేషెంట్ విభాగం) ఇన్‌పేషెంట్ విభాగం ఏర్పాటు చేశారు. వారికోసం ప్రత్యేకంగా ఓపీ వద్దనే ల్యాబొరేటరీ, మందుల విభాగాన్ని ఏర్పాటు చేశారు. అయితే ఈ విభాగాన్ని వచ్చే వారంలో ప్రారంభించనున్నారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు వచ్చే ఉద్యోగులకు ఓపీ చూస్తారు. సోమవారం నుంచి శనివారం వరకు చూసే వ్యాధుల వివ రాలు, విభాగాలు గురించి ఆసుపత్రిలో ప్రత్యేకంగా బోర్డులు ఏర్పాటు చేశారు. జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, మానసిక, చర్మ సంబంధ, గ్యాస్ట్రో, కార్డియాలజీ, ఎండోక్రైనాలజీ, ఊపిరితిత్తులు, కిడ్నీలు, దయాబెటిస్, బిపీ, కీళ్ళవ్యాధు లు, వణుకు దుజబ్బు, ఫిట్స్ డిజార్డర్స్, ఇలా 24 రకాల దీర్ఘకాలిక వ్యాధులకు ఈ చికిత్సలు అందుబాటు లో ఉన్నా యి. తొలిసారిగా ఉద్యోగుల కోసం నాణ్యమైన వైద్య సేవలందించేందుకు ప్రత్యేక వైద్య సేవలను అందుబా టులోకి తెచ్చారు. దీంతో జిల్లాలో ఉన్న దాదాపు 20వేల మందికి పైగా ఈహెచ్‌ఎస్ వర్తించే ఉద్యోగులకు ఎంతో మేలు జరుగుతుంది. జీజీహెచ్ సూపరింటెండెంట్ సిద్దానాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక వైద్య సేవలు ఈహెచ్‌ఎస్ ఉద్యోగులకు అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.

## నాకు షోకాజ్ నోటీసులు అందలేదు : సూరా




**బుచ్చి జనవరి 4 ప్రభాతవార్త:** తనకు ఎటువంటి షోకాజ్ నోటీసులు అందలేదని వవ్వేరు బ్యాంకు చైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి స్పష్టం చేశారు. బ్యాంకు కార్యాలయంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు కొన్ని పత్రికలు తనపైన కావాలని దుష్ప్రచారం చేస్తున్నాయని ఆయన చెప్పారు. దానికి ప్రతిపక్షాలు వంత పలుకుతు న్నాయని తెలిపారు. విచారణ పూర్తి కాకుముందే షోకాజ్ నోటీసులు ఏలా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. వాస్తవాలు తెలుసుకొని కథనాలు ప్రచరించాలని ఆయన హితవు పలికారు. ఎవ్వరికైనా బ్యాంకు విషయంలో సందేహాలు ఉంటే అదికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం బ్యాంకు 4 కోట్ల రూపాయాల ఆదాయంలో ఉందని చెప్పారు. 20 సంవత్సరాలకు సరిపడా రైతులకు డివిడెంట్ ఇచ్చే స్దితిలో బ్యాంకు వుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక లాబాలా బాటలో నడుస్తున్న ఏకైక బ్యాంకు వవ్వేరు బ్యాంకు అని ఆయన చెప్పారు. ఇటువంటి బ్యాంకుపైన లేని పోని ఆరోపణలు చేసి ప్రజలలోకి తప్పుడు సంకేతాలు పంపించడం మంచి పద్ధతికాదని అన్నారు. 18 శాతం డివిడెంట్ రైతులకు అందజేస్తు ఇతర బ్యాంకులకన్నా తక్కువ వడ్డి 7 శాతం తీసుకుంటున్న బ్యాంకు అని ఆయన చెప్పారు. తాను బ్యాంకు చైర్మన్ అయిన తరువాత ఎంతో అభివృద్ధి చేశానని ఆయన తెలిపారు. బ్యాంకు సమావేశ మందిర నిర్మాణం, మెడికల్‌షాపు ,గౌడౌన్ నిర్మాణాలు, కంప్యూటిరీకరణ చేయించడం జరిగిందని అన్నారు. 18 కోట్లు మూలధనం ఉందని తెలిపారు. అయితే ఇటీవల కొంతమంది తనపైన లేనిపోని ప్రచారాలు చేస్తున్నారని వాటిలో ఎంతమాత్రవ వాస్తవంలేదని అన్నారు. నేను ఎప్పటికి ప్రసనన్న వెంటనే ఉంటానని ఆయన స్పష్టం చేశారు. అనంతరం సెక్రటరీ శ్రీనివాసులు మాట్లాడుతు భీనామీలపేర్లతో బంగారు రుణాలు ఏమి తీసుకోలేదని చెప్పారు. అధికారులందరు వచ్చి విచారణ కూడా చేపట్టారని ఆయన వివరించారు. ఈకార్యక్రమంలో త్రిసభ్య కమీటి సభ్యులు కోవూరు మురళీ, శ్రీహరి, మైనార్టీ నాయకులు షేక్ అల్లాబక్ష, రెడ్డిపాళెం సర్పంచ్ రమణారెడ్డి ,కోవూరు మార్కెటింగ్ డైరక్టర్ జొన్నవాడ ప్రసాద్, పలువురు నాయకులున్నారు.

## ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోని వెంటనే ఉపసంహరించుకోవాలి



**కావలి, జనవరి 4 ప్రభాతవార్త:** వైసిపి జగన్‌రెడ్డి ప్రభుత్వం ఆఘమేఘాలపై తీసుకొచ్చిన జీవో నెం.1ని వెంటనే ఉపసంహరించుకోవాలని అఖిలపక్ష పార్టీల నేతలు డిమాండ్ చేశారు. కావలి పట్టణ జాతీయ రహదారిపై అంబేద్కర్ విగ్రహం వద్ద అఖిలపక్షం ఆధ్వర్యంలో బుధవారం జీవో కాపీలను తగులబెట్టారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సిపిఐ నెల్లూరు జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, కాంగ్రెస్ పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్, ప్రముఖ న్యాయవాది చింతాల వెంకట్రావు, సిపియం నేత పసుపులేటి పెంచలయ్య, తెలుగుదేశం పార్టీ నాయకుడు గుత్తికొండ కిషోర్‌బాబు, సిపిఐయంఎల్ న్యూడెమోక్రసీ నేత కరవది భాస్కర్, ఎల్. లక్ష్మిరెడ్డి, జనసేన పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయివిఠల్‌లు పాల్గొని మాట్లాడారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కందుకూరు, గుంటూరులలో మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు సభలలో జరిగిన తొక్కిసిలాట సంఘటనలను సాకుగా ఈ వైసిపి ప్రభుత్వం చూపించి ప్రజా వ్యతిరేక అణిచివేసి, ప్రతిపక్షం పీకనొక్కేందుకు జీవోని విడుదల చేశారన్నారు. ఇది అత్యంత వివాదస్పదమైన జీవో అన్నారు. బ్రిటీష్ కాలం నాటి 1861 పోలీస్ చట్టమన్నారు. హోంశాఖ ముఖ్యకార్యదర్శి హరీష్‌కుమార్ గుప్తా అర్ధరాత్రి పొద్దుపోయిన తర్వాత ఈ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. రోడ్లపై బహిరంగ సభలు, ర్యాలీలు చేయకూడదని షరతులతో కూడిన పోలీస్ యాక్ట్‌ను వైసిపి ప్రభుత్వం నూతన సంవత్సర కానుకగా జీవో నెం.1ని తీసుకొచ్చిందన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఈ జీవోను ఉపసంహరించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. అలాకాని పక్షంలో ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు కె. నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎ. సుబ్రమణ్యం, టిడిపి నాయకులు కాకి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## యువత ఆరోగ్యంపై దృష్టిసారించాలి



**వింజమూరు, జనవరి4ప్రభాతవార్త:** యువత ఆరోగ్యంపై దృష్టిసారించాలని కాకర్ల చారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ కాకర్ల సురేష్ పేర్కొన్నారు. బుధవారం వింజమూరులోని ఎంఎస్‌ఆర్ డిగ్రీ కళాశాల క్రీడామైదానంలో కాకర్లచారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఎంఎఫ్‌సిఎ యూత్ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను కాకర్ల సురేష్ ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం యువత ఆరోగ్యం పట్ల దృష్టిసారించాలని ,మారిన టెక్నాలజీని ఫాలో అవుతు యువత క్రీడలపై, ఆరోగ్యంపై దృష్టి సారించడం లేదన్నారు. ప్రతి ఒక్కరూ చక్కగా చదివి ఉన్నత ఉద్యోగాల సాధనలో ముందంజవేయాలన్నారు. అనంతరం క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈనెల 8వ తేదీన కాకర్ల చారిటబుల్‌ట్రస్ట్‌ను ప్రారంభిస్తామని, ఈ ప్రారంభోత్సవానికి పెద్ద ఎత్తున వింజమూరు మండల పరిధిలోని ప్రజలు పాల్గొనాలని ఆయన కోరారు. ట్రస్ట్ ప్రారంభం సందర్భంగా అనుభవం కలిగిన డాక్టర్లచే వైద్యశిబిరాన్ని నిర్వహిస్తామన్నారు .ట్రస్ట్‌ద్వారా మరెన్నో సేవా కార్యక్రమాలను ఈప్రాంత ప్రజలకు అందించనున్నా మన్నారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధురెడ్డి, కొండపనాయుడు, మార్కోండేయులు , బయపురెడ్డి రవిశంకర్‌రెడ్డి, కొమ్మి వెంకటప్రసాద్, మహేష్, క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు మహేంద్ర, రాజా, పిఇటిలు వెలుగోటికృష్ణ, తిరుపాలురెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

## వేమిరెడ్డిని కలిసిన అంకినపల్లి



**వింజమూరు, జనవరి4ప్రభాతవార్త:** వైసిపి రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని బుధవారం ఎఫ్‌సిఐ మాజీ డైరెక్టర్ అంకినపల్లి ఓబులురెడ్డి, వైసిపి మండల యువనాయకులు అంకినపల్లి శివశంకర్‌రెడ్డిలు నెల్లూరులోని వేమిరెడ్డి నివాసంలో కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. వైసిపి బలోపేతానికి నిరంతరం కృషి చేయాలని వేమిరెడ్డి సూచించారని అంకినపల్లి పేర్కొన్నారు. 2024లో వైసిపి విజయఢంకా మ్రోగించేందుకు కార్యకర్తలకు, పార్టీ అభిమానులకు అందుబాటులో ఉంటూ ముఖ్యమంత్రి గా జగన్మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మెన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి పాల్గొన్నారు.

## ప్లేట్లు,వాటర్‌బాటిల్స్ వితరణ



**బుచ్చి జనవరి 4ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం భవితాకేంద్రంలో బుధవారం లూయి బ్రెయిలీ జన్మదినం సందర్భంగా సహారా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ప్లేట్లు, వాటర్‌బాటిల్స్ పంపిణి చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపిడిఒ డి.వి నరసింహారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అందులు ఆత్మవిశ్వాసంతో ఎదగాలని, కృషి పట్టుదల ఉంటే సాధ్యం కానది ఏది లేదని అన్నారు. ఈ సందర్భంగా ప్లేట్స్, వాటర్‌బాటిల్స్, స్వీట్స్ పంపిణి చేసిన సహారా ఎడు యకేషనల్ సొసైటీ యజ్దాని భాషాని ఆయన అభినందించారు. ఈకార్యక్రమంలో ఎంఇఒ దిలీప్‌కుమార్, జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్‌కుమార్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వి. శకుంతల, సహిత విద్య ఉపాధ్యాయులు సిహెచ్ శేషమ్మ, బి శ్రీనివాసులురెడ్డి, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హెచ్‌డబ్ల్యూవో రాష్ట్రష అధ్యక్షులుగా ఈదూరు విజయ్‌కుమార్



**నెల్లూరుటౌన్, జనవరి 4, ప్రభాతవార్త:** హాస్టల్ వెల్‌ఫేర్ ఆఫీసర్స్ స్టేట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా రెండోసారి ఈదూరు విజయ్‌కుమార్ ఏక గ్రీవంగా ఎన్నిక య్యారు. బుధవారం విజ యవాడలోని ఏపీ ఎన్జీవో హోంలో నూతన కార్యవ ర్గం ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు వసతిగృహ సంక్షేమ అధికారులు పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఎన్నికకు రాష్ట్రంలోని 13 జిల్లాల కమిటీలు హాజరయ్యారు. ఈ కమిటీలు కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. ఈ ఎన్నికలకు ఎలక్షన్ అధికారిగా ఆంధ్రప్రదేశ్ ఎన్జీవోస్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ రంజిత్‌కుమార్‌నాయుడు, అసిస్టెంట్ ఎలక్షన్ అధికారిగా కృష్ణారెడ్డి, ఎన్జీవోస్ స్టేట్ ట్రెజరర్ రంగారావుఉ ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ హాస్టల్ వెల్‌ఫేర్ ఆఫీసర్స్ సమస్యలపై రాజీ లేని పోరాటం చేస్తామని, సమస్యల పరిష్కారానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ప్రధాన సమస్యలు పరిష్కరించి అసోసియేషన్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తామని పేర్కొన్నారు. మండల వెల్‌ఫేర్ ఆఫీసర్ పోస్ట్ సాధిస్తామని హామీ ఇచ్చారు. తనపై ఎంతో నమ్మకంతో రెండోసారి రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నుకున్నందున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పేద,బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఉచిత కార్పొరేట్ వైద్యం



**కావలి రూరల్, జనవరి 4 ప్రభాతవార్త** పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యాన్ని అందించేందుకు ఈ నెల 6వ తేది నెల్లూరు బొల్లినేని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ (కిమ్స్) సహకారంతో మెగా ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రజా వైద్యులు, కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు తెలిపారు. కావలి డాక్టర్ గుండెమడుగుల దేవదానం మెమోరియల్ హాస్పటల్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డాక్టర్ నాయుడు మాట్లాడారు. నా చిన్నకుమారుడు ఎన్.సాయివర్ధన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నెల్లూరు బొల్లినేని సూపర్ స్పెషాలిటీ వైద్యశాల సహకారంతో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్ళలేక అనేక ఇబ్బందులు పడుతున్నందన ఈ వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ శిబిరంలో కిమ్స్ వైద్యులు ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ ఎ.వి.రెడ్డి, గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ సాహెబ్‌పీర్, న్యూరో సర్జన్ డాక్టర్ ఉదయ్‌కిరణ్, నెఫ్రాలజిస్ట్ డాక్టర్ మస్తాన్‌వలి, గ్యాస్ట్రో సర్జన్ డాక్టర్ వంశీకృష్ణ, ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ శశిభరత్‌రెడ్డి, జనరల్, దయాబెటాలజిస్ట్ డాక్టర్ శ్రీహర్ష, చర్మ వ్యాధులు, కాస్మోటిక్ వైద్యులు డాక్టర్ మంజీర, డాక్టర్ గుండెమడుగుల దేవదానం వైద్యశాల గుండె వ్యాధుల నిపుణులు డాక్టర్ సుధీర్‌కుమార్, దంత వైద్య నిపుణులు డాక్టర్ వినయ్ వినోద్‌బాబులు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు,సలహాలు అందజేస్తారని తెలిపారు. ఉచితంగా మందులు, భోజన వసతి కల్పించడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు 123 ఉచిత మెగా వైద్యశిబిరాలు నిర్వహించామన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## అధికారులు అప్రమత్తంగా వుండి ప్రజల సమస్యల్ని తీర్చాలి



**కావలి రూరల్, జనవరి 4 ప్రభాతవార్త** అధికారులు అప్రమత్తంగా వుండి ప్రజల సమస్యలు తీర్చేందుకు కృషి చేయాలని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల పరిషత్ అధ్యక్షురాలు ఆలూరి కొండమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన పెన్షన్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాబోయేది ఎన్నికల సీజన్ అయినందున అధికారులు కావలి మండలంలోని ప్రతి గ్రామం మీద దృష్టి పెట్టి ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు పాటుపడాలన్నారు. ఇటీవలకాలంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజల వద్ద నుంచి వచ్చిన పలు సమస్యలను పరిష్కరించాలని, కొన్ని సమస్యలు నా దృష్టికి తీసుకువచ్చినా కూడా పై అధికారుల దృష్టికి తీసుకుపోయి పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు తీర్చినట్లయితే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి మంచిపేరు వస్తుందన్నారు. ఇటీవల కొన్ని పనులు మంజూరు చేయడం జరిగిందని ఆ పనులు ఇంతవరకు ప్రారంభించలేదన్నారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు అందుబాటులో వుంటారని వారి చేత పనులు చేయించుకోవాల్సిన బాధ్యత మనందరిపై వుందన్నారు. అనంతరం మండల స్థాయి అధికారులు వారివారి శాఖల్లో చేస్తున్న, చేసిన పలు అభివృద్ధి పనులు గురించి తెలియజేశారు. ఈ సమావేశంలో రైతు నాయకులు కేతిరెడ్డి రామకోటారెడ్డి, ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్‌యాదవ్, తహశీల్దార్ కె.మాధవరెడ్డి,మండల ప్రత్యేక అధికారి కె.రమేష్‌నాయక్, ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు, డిఎల్‌డివో కనకదుర్గాభవాని, జెడ్పీటీసీ సభ్యులు జంపాని రాఘవులు, వైస్ ఎంపిపిలు అరగల కవిత, పామంజి రాజయ్య, మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## దళితులపై అరాచకాలు చేస్తున్న కావలి ఎమ్మెల్యే పతనం ప్రారంభమైంది



**కావలి, జనవరి 4 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గంలో దళితులపై అరాచకాలు చేస్తున్న కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పతనం ప్రారంభమైందని కొండెపి ఎమ్మెల్యే బాలాంజనేయస్వామి హెచ్చరికలు చేశారు. కావలి పట్టణ టు టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి దళిత ద్రోహి అని దుయ్యబట్టారు.తెలుగుయువత నేత పైడి హర్ష, మునునూరు కరుణాకర్, ఉలవపాళ్ళ గోచిపాతల తేజ దళితులపై కావలి ఎమ్మెల్యే అరాచకం తారాస్థాయికి చేరిందన్నారు. మునునూరు కరుణాకర్ ఈ ఎమ్మెల్యే, ఆయన అనుచరుల వల్ల ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. నిన్నగాక మొన్న తెలుగుయువత నేత పైడి హర్ష ఎమ్మెల్యే, పోలీసుల వేధింపులు తట్టుకోలేక ఎమ్మెల్యే నివాసం వద్ద పురుగు మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. చెన్నై వైద్యశాలలో విషమ పరిస్థితులలో వున్నాడన్నారు. హర్ష సంఘటనపై పోలీసులు ఎమ్మెల్యే, తదితరులపై కేసులు నమోదు చేయకుండా వేధింపులకు గురైన అతనిపై కేసు నమోదు చేయడం దుర్మార్గమన్నారు. పైడి హర్ష సంఘటనలో ఎమ్మెల్యే, ఆయన అనుచరులు, పోలీస్ అధికారులపై కేసు నమోదు చేయకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరికలు చేశారు. ఈ సమావేశంలో పైడి హర్ష తల్లి అంకమ్మ, భార్య ప్రియాంక, టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, టిడిపి నేతలు మలిశెట్టి వెంకటేశ్వర్లు, మన్నవ రవిచంద్ర, ఏగూరు చంద్రశేఖర్, దేవకుమార్ మాదిగ, బొట్లగుంట శ్రీహరినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలనకు మార్గదర్శకుడు జగనన్న





**మర్రిపాడు, జనవరి4ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మర్రిపాడులో నూతనంగా మంజూరైన 282పెన్షన్లను అధికారులు, ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులతో కలిసి బుధవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి అన్ని వర్గాల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను చేపడుతున్నారని, అదేవిధంగా ఎన్నికల హామీలో తాను ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి ఏడాది పెన్షన్‌నగదు పెంచి అందజేస్తున్నారన్నారు. రాజకీయాల్లో కొత్తగా వచ్చిన తనకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా సంక్షేమ పథకాల పట్ల పూర్తిగా అవగాహన కలిగిందన్నారు. ముఖ్యమంత్రి తనకు అందించిన ఈ అవకాశంతో ఆత్మకూరు నియోజకవర్గంలో అనేకఅభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఇప్పటికే ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ద్వారా పనులు ప్రారంభించామన్నారు. ముఖ్యమంత్రి విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారని ఎడిఎఫ్ ద్వారా డిజిటల్ క్లాస్‌రూమ్‌లు ఏర్పాటు చేసి సాంకేతిక విద్యను అందించేందుకు సన్నాహాలు చేస్తున్నారన్నారు. ఈసందర్భంగా వైసిపి పెన్షన్ కానుక పోస్టర్‌ను విడుదల చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిపి జి.లక్ష్మీదేవి శ్రీనివాసులునాయుడు, వైసిపి మండల కన్వీనర్ బొర్రా వెంకటసుబ్బారెడ్డి, మాజీ కన్వీనర్ శ్రీనివాసులునాయుడు, ఎంపిడిఓ నాగమణి, బూదవాడ పిఎసిఎస్ అధ్యక్షుడు ఎన్.సుబ్బారెడ్డి, మండల వైసిపిన ఆయకులు కె.శ్రీనివాసులునాయుడు, ఎస్.మోహన్‌రెడ్డి, నారాయణస్వామి , షేక్ మౌలాలి, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

## పొగాకు రైతులకు వడ్డీలేని రుణం

**కందుకూరు, జనవరి4, ప్రభాతవార్త** కందుకూరు పొగాకు బోర్డు పరిధిలోని రైతులు మండోస్ తుఫాను కారణంగా దెబ్బతిన్న పొగాకు సాగుకు ప్రభుత్వం 10వేల రూపాయల రుణం అందజేస్తున్నట్లు వేలం నిర్వహణాధికారి రాజగోపాల్ తెలిపారు.వడ్డీ లేకుండా నష్టపోయిన రైతులకు ఇస్తున్నట్లు చెప్పారు.ఈ రుణం తీసుకున్న వారు 2023సంవత్సరం పొగాకు అమ్మకాలలో తిరిగి బోర్డు అధికారులకు చెల్లించాల్సి ఉంటుందని వివరించారు.కేవలం వడ్డీ లేకుండా ఈ 10వేలు ఇస్తున్నట్లు చెప్పారు.కావల్సిన రైతులు బోర్డు సూపర్‌వైజర్‌ను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## సంక్షేమానికి మారుపేరు వైయస్ జగన్




**ఉలవపాడు, జనవరి4, ప్రభాతవార్త** సంక్షేమానికి మారుపేరుగా వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారని శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు.బుధవారం ఎంపిడివో కార్యాలయంలో నూతన ఫించన్లు పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలు ఫించన్లు రద్దు చేస్తున్నారంటూ అబద్ధపు ప్రచారం చేస్తున్నారనిచెప్పారు.కేవలం 6నెలలకు ఒకసారి లబ్ధిదారుల పేరులను చూస్తారని,అంతమాత్రాన తొలగించడం జరగదన్నారు.అనర్హులను తొలగించడం తప్పుకాదుకదా అని పేర్కొన్నారు.అర్హులకు ఎట్టిపరిస్థితుల్లో అన్యాయం జరగదన్నారు.మండలంలో 295మంది లబ్ధిదారులకు ఫించన్లు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు.విద్యారంగంలో నూతన వరవడితో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టి పేద విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందిస్తున్నట్లు తెలియజేశారు.పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించే కార్యక్రమంలో భాగంగా నాడు-నేడు వంటి పథకాల ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చారన్నారు.ప్రహరీగోడల నిర్మాణం,కొత్త గదుల ఏర్పాటు,బాత్‌రూమ్‌లు,మంచినీటి సౌకర్యం,యూనీఫామ్,విద్యార్థులకు ఉచితంగా అందించి విద్యకు ప్రోత్సహిస్తున్నట్లు ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఎల్.చెంచమ్మ,జడ్పీటీసీ సభ్యురాలు చేవూరి అరుణ,ఎంపిపి వాయిల మస్తానమ్మ,కోఆప్షన్ సభ్యులు ఖాదర్‌బాషా,వైస్ ఎంపీపీతో పాటు ఎంపిటిసీ సభ్యులు,సర్పంచ్‌లు,సచివాలయ సిబ్బంది,లబ్ధిదారులు హాజరై య్యారు.

## చాగల్లులో గడపగడప కార్యక్రమం



**ఉలవపాడు, జనవరి4, ప్రభాతవార్త** మండలంలోని చాగల్లు పంచాయతీ పరిధిలోని ఇంద్రానగర్ కాలనీలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి పాల్గొన్నారు.ఆయన ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందించే లబ్ధిగురించి వివరించారు.ఈ సందర్భంగా స్థానికులు అడిగిన అంతర్గత రోడ్లు,మంచినీటి సౌకర్యం లాంటి వసతులను వెంటనే జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఆ కాలనీలో ఉన్న అంగన్‌వాడీ పాఠశాలను పరిశీలించారు.పిల్లలకు అందించాల్సిన కోడిగుడ్లు తక్కువగా ఉండటం గుర్తించిన ఆయన సంబంధిత అంగన్‌వాడీ సూపర్‌వైజర్,వర్కర్లను వివరణ కోరారు.అయితే వారు సరైన సమాదా నం చెప్పలేకపోయారు. ప్రభుత్వం అందించే వాటిని సరిగా అందించకపోవడం ఏమిటని అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో చెంచమ్మ,తహశీల్దార్ ఎస్‌కె మహ్మద్ హుస్సేన్,చాగల్లు సర్పంచ్ లతా చంద్రశేఖర్,కోఆప్షన్ నెంబర్ ఖాదర్‌బాషా,మండల అధికారులు,ప్రజాప్రతినిధులు,ఆ గ్రామానికి చెందిన పలువురు హాజరైయ్యారు.

## రౌడీయిజం చేస్తే తాట తీస్తామన్న ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి ఇప్పుడేమంటారు




**కావలి, జనవరి 4 ప్రభాతవార్త** కావలిలో ఎవరైనా రౌడీయిజానికి పాల్పడితే తాట తీస్తానని చెప్పిన కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి రౌడీలను పెంచిపోషించడం అత్యంత దుర్మార్గమని ఎమ్మార్పీఎస్,ఎంఎస్‌పి నేతలు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. కావలి పట్టణం రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్‌పి జిల్లా నాయకులు పందిటి అంబేద్కర్ మాదిగ, గోచిపాతల వెంకటేశ్వర్ల మాదిగ, పట్టణ నాయకులు చేవూరు కిరణ్ మాదిగ, ఏసు మాదిగలు పాల్గొని మాట్లాడారు. దగదర్తి మండలం ఉలవపాళ్ళ పెట్రోలు బంకు వద్ద దళిత యువకుడు గోచిపాతల తేజపై దాడి చేసిన వైసిపి నేత, ఎంపిటిసి మహేష్‌నాయుడుని 24 గంటల్లో 307,ఎస్సీ,ఎస్టీ చట్టం కింద కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపకపోతే పెద్దఎత్తున కార్యాచరణ కార్యక్రమం చేపడతామని హెచ్చరికలు చేశారు. తాము చేపట్టే ఉద్యమం వల్ల ఎటువంటి పరిణామాలు జరిగినా దానికి పోలీస్ అధికారులు, ఎమ్మెల్యే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. మూడు రోజుల క్రితం దగదర్తి మండలం ఉలవపాళ్ళ పెట్రోలు బంకు వద్ద పనిచేసే దళిత యువకుడు గోచిపాతల తేజాపై అదే మండలానికి చెందిన వైసిపి నేత, ఎంపిటిసి మహేష్‌నాయుడు తన అనుచరులతో సభ్యసమాజం తలదించుకునేలా అతి కిరాతకంగా కాళ్ళతో, రాడ్లతో దాడి చేయడం జరిగిందన్నారు. ఈ సంఘటన సిసి కెమెరా పుటేజ్‌ల ద్వారా విడుదలైన వీడియో రాష్ట్ర వ్యాప్తంగా వైరల్ అయిందన్నారు. చూసిన ప్రతి ఒక్కరి గుండె తరుక్కుపోయిందన్నారు. అయినా ఇంతవరకు కేసులు నమోదు చేయకపోవడం అత్యంత దారుణమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ జిల్లాలో మరి ముఖ్యంగా కావలిలో దళితులపై దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు. రెండు నెలల క్రితం అధికార పార్టీ నేతల వేధింపులకు తాళలేక మునునూరులోని దళిత యువకుడు దుగ్గిరాల కరుణాకర్ ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. ఈ సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిందన్నారు. నాలుగు రోజుల క్రితం బోగోలు మండలం కడనూతలకు చెందిన దళిత యువకుడు పైడి హర్ష కావలి ఎమ్మెల్యే, పోలీసుల వేధింపులకు తట్టుకోలేక ఎమ్మెల్యే ఇంటి వద్దే పురుగు మందు సేవించి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడన్నారు. చెన్నై అపోలో వైద్యశాలలో చావుబ్రతుకుల మధ్య హర్ష కొట్టుమిట్టాడుతున్నాడన్నారు. ఈ రెండు సంఘటనలు మరవక ముందే అగ్రవర్ణాల భావజాలంతో అధికార పార్టీకి చెందిన మహేష్‌నాయుడు, అతని అనుచరులు దళిత యువకుడు తేజపై దాడి చేసి గాయపరిస్తే ఎటువంటి కేసులు లేవన్నారు. తేజ సంఘటన రాష్ట్రమంతా సోషల్ మీడియాలో, టివిలలో చూసిన ప్రజలు భయకంపితులవుతున్నారన్నారు. సిసి పుటేజ్‌లు వున్నా సుమోటో కింద పోలీసులు కేసులు నమోదు చేసి మహేష్‌నాయుడుని ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు. ఈ మహేష్‌నాయుడుకి కావలి ఎమ్మెల్యే షెల్టర్ ఇచ్చాడన్నారు. పోలీస్ అధికారులకు, ఎమ్మెల్యేకు 24 గంటలు సమయం ఇస్తున్నామన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నేత మందాకృష్ణ మాదిగ దృష్టికి ఈ దారుణాన్ని తీసుకెళ్లామన్నారు. తాము ఇచ్చిన గడువు లోగా డిమాండ్లు నెరవేర్చకపోతే జరిగే పరిణామాలు తమకు సంబంధం లేదన్నారు.

**అగ్రవర్ణాలకు బానిసలుగా కొంత మంది దళిత నేతలు...**

కావలి నియోజకవర్గంలో దళితులపై వరుస దాడులు జరుగుతున్నా, దళిత యువకులు చనిపోతున్నా కొంతమంది దళిత నేతలు కళ్ళకు గంతలు కట్టుకొని అగ్రవర్ణాలకు బానిసలుగా బ్రతకడం ఆందోళన కల్గిస్తోందన్నారు. ఇలా దళితులు రోదనలు పెడుతుంటే మీరు అగ్రవర్ణ కులాలకు ఎలా కొమ్ముకాస్తూ మాట్లాడటం బాధ లేదా అని వారు ప్రశ్నించారు. దళితులకు అండగా నిలవక పోయినా నీరుగార్చే మాటలు మాట్లాడవద్దని, దళిత జాతి క్షమించదని హెచ్చరించారు. కావలి కేంద్రంగా మందా కృష్ణమాదిగ నాయకత్వంలో తేజ ఘటనపై పెద్దఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు.ఈ సమావేశంలో ఎంఎస్‌పి మహిళా నాయకురాలు జానకి, నాయకులు శివ, మనోహర్, తిరుపతి, నారాయణ, దొరబాబు తదితరులు పాల్గొని మాట్లాడారు.

## రేపే అష్టలక్ష్మీ గుడిలో లక్ష తులసి అర్చన పూజ

**నెల్లూరు కార్పొరేషన్, జనవరి 4, ప్రభాతవార్త:** పౌర్ణమి నాడు ధనుర్మాసము పురస్కరించుకుని శ్రీ కృష్ణ యోగా మందిరం సుజాతమ్మ కాలనీ నెల్లూరు నందలి శ్రీ కృష్ణ స్వామి వారికి లక్ష తులసి అర్చన భక్తుల చేతుల మీదుగా నిర్వహించనున్నారని ట్రస్టు సభ్యులు బుధవారం తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఎటువంటి రుసుము లేదని, ఉచితంగా చేయబడునని పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 9:30 గంటలకు లక్ష తులసార్చన, 10 గంటలకు రుద్ర హోమము, 11 గంటలకు అష్టలక్ష్మీ హోమము సామూహికంగా జరుగునని వారు తెలిపారు. ఈ కార్యక్రమము నందు భక్తజనులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని శ్రీ గణపతి సచ్చిదానంద కృష్ణ జ్ఞానబోధ సభా ట్రస్టు కమిటీ డాక్టర్ సర్వేపల్లి అజయ్‌కుమార్, ఇతర ట్రస్టు సభ్యులు తెలిపారు.

## మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి



**కోవూరు, జనవరి 4 ప్రభాతవార్త :** మహిళలు పూర్తిస్థాయిలో బలోపేతం కావాలని ముఖ్యమంత్రి ఆశయమని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కోవూరులోని రాళ్లమిట్ట ప్రాంతానికి చెందిన ఎం. శివానికి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా కుట్టుమిషన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోవూరు నియజకవర్గ పరిశీలకులు, చెంగాళమ్మ దేవస్థాన చైర్మన్ బాలచంద్రారెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, జెడ్పీటీసీ శ్రీలత, ఎంపీపీ పార్వతి, వైస్ ఎంపీపీ నరసి ంహులురెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డిలు ఉన్నారు.

## చంద్రబాబు అడుగు పెడితే అన్ని అరిష్టాలే



**కోవూరు, జనవరి 4 ప్రభాతవార్త :** రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ఎక్కడ అడుగు పెట్టినా అక్కడ అరిష్టాలు జరుగుతున్నాయని, ఆయన పుణ్యమా అంటూ ఇప్పటికే అనేకమంది ప్రాణాలు కోల్పోయారని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి దుయ్యబట్టారు. కోవూరు పంచాయతీ పరిధిలోని రాళ్లమిట్ట, వడ్డిపాలెం, తదితర ప్రాంతాల్లో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కోవూరులో జరిగిన చంద్రబాబు నాయుడు సభకు ఆశించిన మేర జనం రారని ముందుగా పసిగట్టి పక్క ప్రాంతాల వారిని డబ్బులిచ్చి తీసుకురావడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. సంక్రాంతి కానుకల పేరుతో గుంటూరు మహిళలకు ఆశలు చూపి ఆ కారణంగా నలుగురు మృతి చెందడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో జరుగుతున్న ఇటువంటి రోడ్ షోలు సభల కారణంగా ప్రజల ప్రాణాలు పోతున్నాయని, వారి ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నాలుగు కూడళ్ల రహదారులు రోడ్‌షోలపై నిషేదం విధించారని, దీనిని తాను పూర్తిగా మద్దతు తెలుపుతున్నారన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో అన్ని రాజకీయ పార్టీలతో పాటు వైసీపీ పార్టీకి కూడా వర్తిస్తుందన్నారు. ఇవేమీ తెలుసుకోకుండా కొన్ని మీడియా సంస్థలు పిచ్చి రాతలు రాసి ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. ఈ రాష్ట్రంలో చరిష్మా కల నాయకులు ముగ్గురే అని, వారు ఎన్టీ రామారావు, రాజశేఖర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డినే అన్నారు. వారు పెట్టే సభలకు ప్రజలు స్వచ్ఛందంగా వస్తారే తప్ప, చంద్రబాబు సభలకు డబ్బులిస్తేనే వస్తారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన రోడ్‌షోల కారణంగా అనేకమంది ప్రాణాలు కోల్పోతే జనసేన నేత పవన్ కళ్యాణ్ ఒక్క మాట కూడా అనకపోవడం బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి 1.85 వేల కోట్లు వివిధ పథకాలకు ప్రజలకు అందించిడం జరిగిందన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభలు చంద్రబాబుకు రాజకీయ సమాధి కట్టేశారని, ఆయన తలకిందులుగా తపస్సు చేసినా ఇక జన్మలో ముఖ్యమంత్రి కాలేరని జోస్యం చెప్పారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ కనుమరుగు అయిపోతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన గడపగడపకు కార్యక్రమం ద్వారా ఒక్కో కుటుంబానికి లక్షల రూపాయలు లబ్ది చేకూరుతుందన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమం ద్వారా ఎమ్మెల్యే అయిన తమకు ఎన్నో విషయాలను తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి కోవూరు నియోజకవర్గ పరిశీలకులు, చెంగాళమ్మ దేవస్థాన చైర్మన్ బాలచంద్రారెడ్డి, నల్లపరెడ్డి రజిత్ కుమార్‌రెడ్డి ,రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషోర్ సింగ్, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీపీ పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, వెలుగు ఏసీ లలిత, ఏపీఎం వెంకటస్వామి, ఎంపీడీవో శ్రీహరి, తహసీల్దార్ ఎం. పద్మజ, వైసీపీ నేతలు టి. భాస్కర్, ఏ. అనూప్‌రెడ్డి, నాగరాజు, చిరంజీవి, కె. మల్లికార్జున, కె. ప్రసాద్, జుబేర్ బాషా, సర్పంచ్‌లు విజయ, లక్ష్మీకుమారి, శ్రీవాణి, ఉప సర్పంచ్ మోషా, తదితరులు ఉన్నారు.

## బ్రిడ్జి నిర్మాణానికి రాజకీయాలకు అతీతంగా పోరాడుదాం




**కోవూరు, జనవరి 4 ప్రభాతవార్త :** దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న కలను సాకారం చేసుకోవాల్సిన బాధ్యత గుమ్మలదిబ్బ, పాటూరు ప్రజలపై ఉందని మాజీ ఎమ్మెల్సీ బూదాటి రాధయ్య పిలుపునిచ్చారు. కోవూరులోని చెరువుకట్ట సమీపంలో ఉన్న కలుజు ప్రాంతంలో వర్షాకాలం రాకపోకలకు తీవ్ర ఆటంకంగా మారుతోంది. ఈ విషయంపై ప్రభుత్వానికి ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా స్పందించకపోవడంతో సీపీఎం నాయకుల ఆధ్వర్యంలో బుధవారం ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రోజూ ఈ కలుజు ప్రాంతం గుండా అనేకమంది గుమ్మలదిబ్బ, పాటూరు, దామరమడుగు, బుచ్చి వైపు ప్రయాణిస్తూ ఉంటారన్నారు. కలుజు ప్రాంతంలో ఎటువంటి బ్రిడ్జి లేకపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. ఎన్నో ఏళ్లుగా నిలిచిపోయిన కలుజు బ్రిడ్జి నిర్మాణాన్ని ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు గుర్తించి నిధులు కేటాయించాలని కోరారు. లేనిపక్షంలో ప్రభుత్వం గుర్తించే వరకు దశల వారీగా తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు జె. వెంకమరాజు, జి. శేషయ్య, ఎస్ గోపాల్, సుధాకర్,, ఎస్‌కే బాబు, శ్రీనివాసులు, సురేంద్ర, ఖాదర్‌బాషా, పెద్దబ్బయ్య, తదితరులు ఉన్నారు.

## చంద్రబాబు లాంటి వెన్నుపోటుదారుడు మమ్మల్ని విమర్శించే అర్హత లేదు



**బిట్రగుంట, జనవరి 4 ప్రభాతవార్త** టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని, తనను వ్యక్తిగతంగా విమర్శించే అర్హత లేదని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బోగోలు పంచాయతీ కార్యాలయంలో బుధవారం సామాజిక భద్రతా పెన్షన్ల వారోత్సవాలలో ఆయన పాల్గొని కొత్తగా పింఛన్లు మంజూరైన వారికి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారం కోసం సొంత మామనే వెన్నుపోటు పొడిచిన వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ ఆదరణ, అభిమానం చూసి ఓర్వలేక ఇటీవల కావలి బహిరంగ సభలో సిగ్గులేకుండా వ్యక్తిగత దూషణలకు దిగడం సరికాదన్నారు. దమ్ము, ధైర్యం వుంటే ప్రజలకు ఏమి చేస్తారో చెప్పాలే కానీ అధికారం కోసం అభండాలు వేసి కపట నాటకాలు ఆడితే ప్రజలు ఆదరించే రోజులు పోయాయన్నారు. గతంలో జగన్మోహన్‌రెడ్డిపై కుట్రలు పన్ని అధికారంలోకి రానీయకుండా అడ్డదారులు తొక్కితే కేవలం 24 సీట్లు మాత్రమే శాసనసభ ఎన్నికలలో గెలుపొందారన్నారు. అందుకు నిదర్శనం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో వస్తున్న ఆదరణేనన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోను నూటికి నూరు శాతం అమలు చేసి ప్రజల్లో చెరగని ముద్ర వేసుకొని మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మండల పార్టీ కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు మాట్లాడుతూ బీద మస్తాన్‌రావుని విమర్శించే స్థాయి బీద రవిచంద్రకు లేదన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి మేకల సుజాత, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు మద్దిబోయిన పద్మ, ఎంపిటిసి ఎ.కె.సుందర్‌రాజ్, బోగోలు సర్పంచ్ అనిత, ఎండివో గోవిందరావు, తహశీల్దార్ లక్ష్మీనారాయణ, వైసిపి సీనియర్ నేతలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.